TGTEL/26/A5513

వార్తా దీపిక

ప్రచురణ :సంగారెడ్డి | సంపుటి : 01 | సంచిక: 66 | 06 మంగళవారం అక్టోబర్ 2026 | వెల: 02 | పేజీలు:04

తెలంగాణ ఉద్యోగులకు శుభవార్త.. పీఆర్‌సీపై ప్రభుత్వం కీలక అడుగు

- నివేదిక త్వరగా ఇవ్వాలని పీఆర్‌సీ ఛైర్మన్‌కు సీఎస్ లేఖ
- రెండో పీఆర్‌సీ గడువు ముగుస్తున్న నేపథ్యంలో నిర్ణయం
- బకాయి డీఏల విడుదలపై ఉద్యోగుల నుంచి డిమాండ్లు

తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగుల వేతన సవరణ ప్రక్రియను వేగవంతం చేసేందుకు ప్రభుత్వం కీలక చర్య చేపట్టింది. ...మిగతా 2 లో...



ఫ్లైదుబాయ్ కో-పైలట్ అసలు టార్గెట్ ఏంటో తెలిసిపోయింది!

- టెల్ అవీవ్‌లో విమానం కూల్చాలని భావించిన ఫ్లైదుబాయ్ కో-పైలట్
- ఎత్తైన భవనంపై విమానాన్ని కూల్చాలని భావించినట్లు 'కొరియెరే డెల్లా సెరా'లో కథనం
- ఘటన సమయంలో విమానంలో వెలిగిన ఎమర్జెన్సీ లైట్లు
- దుండగుడు ఇంజిన్‌ను ఆఫ్ చేశాడా అనే కోణంలో దర్యాప్తు

ఫ్లైదుబాయ్ విమానంలో జరిగిన దాడి ఘటనపై సంచలన విషయాలు వెలుగులోకి వచ్చాయి. భారతీయ కెప్టెన్ సుమిత్ మచ్చర్‌పై దాడి చేసిన ఒమన్ కో-పైలట్ హమ్మామ్ అల్-హమ్మామీ విమానాన్ని టెల్ అవీవ్‌కు తీసుకెళ్లి అక్కడి ఓ ఎత్తైన భవనాన్ని ఢీకొట్టాలని భావించినట్లు ఇటలీకి చెందిన 'కొరియెరే డెల్లా సెరా' పత్రిక నివేదించింది. ...మిగతా 2 లో...

సీఎం రేవంత్, నటి సురేఖావాణిపై

అసభ్యకర పోస్ట్



సీఎం రేవంత్, నటిపై అసభ్య పోస్టులు

'డిగ్‌టీవీ తెలుగు' ప్యారడీ ఎక్స్ ఖాతాపై కేసు

సైబర్ పోలీసులకు ఫిర్యాదు చేసిన కాంగ్రెస్ నేత

సీఎం ప్రతిష్ఠకు, నటి గౌరవానికి భంగం కలిగించేలా పోస్ట్

కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించిన పోలీసులు

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, సినీ నటి సురేఖావాణిని కించపరిచేలా సోషల్ మీడియాలో పెట్టిన ఓ పోస్టు తీవ్ర వివాదాస్పదమైంది. ఈ వ్యవహారంపై టీపీసీసీ సోషల్ మీడియా విభాగం రాష్ట్ర కార్యదర్శి, న్యాయవాది కైలాశ్ సజ్జన్ హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేశారు.'డిగ్‌టీవీ తెలుగు (డిగ్‌టీవీ ప్యారడీ)' పేరుతో ఉన్న ఓ ఎక్స్ ఖాతాలో సీఎం రేవంత్ రెడ్డి, నటి సురేఖావాణి చిత్రాలను మార్ఫింగ్ చేసి, అసభ్యకరమైన వ్యాఖ్యలతో పోస్ట్ చేశారని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ పోస్ట్ ఉద్దేశపూర్వకంగా ముఖ్యమంత్రి వ్యక్తిగత ప్రతిష్ఠను దెబ్బతీయడంతో పాటు, ప్రభుత్వంపై ప్రజల్లో ద్వేషాన్ని రెచ్చగొట్టేలా ఉందని ఆరోపించారు.అలాగే ఒక మహిళా నటి గౌరవానికి భంగం కలిగించేలా ఈ చర్యకు పాల్పడ్డారని కైలాశ్ సజ్జన్ తన ఫిర్యాదులో స్పష్టం చేశారు. సీఎంను అవమానించడంతో పాటు, నటిని కించపరిచేలా ఉన్న ఈ పోస్టుపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.ఫిర్యాదు స్వీకరించిన నగర సైబర్ క్రైమ్ పోలీసులు సంబంధిత ఎక్స్ ఖాతా నిర్వాహకులపై కేసు నమోదు చేశారు. ఈ ఘటనపై దర్యాప్తు ప్రారంభించి, నిందితులను గుర్తించే పనిలో ఉన్నట్లు తెలిపారు.

రాజ్యసభ ఎన్నికలు

కేంద్ర మంత్రులకు బీజేపీ షాక్.. అందరూ కొత్తవారే!

- యూపీ రాజ్యసభ ఎన్నికలకు 8 మంది అభ్యర్థులను ప్రకటించిన బీజేపీ
- కేంద్ర మంత్రులు హర్దీప్ పురి, బీఎల్ వర్మలకు దక్కని అవకాశం
- పదవీకాలం ముగిసిన ఏ ఒక్క ఎంపీకి మళ్లీ టికెట్ ఇవ్వని అధిష్ఠానం
- 2027 ఎన్నికల లక్ష్యంగా సామాజిక సమీకరణాలకు ప్రాధాన్యత
- జాబితాలో ఇద్దరు మహిళలు, ముగ్గురు ఓబీసీ, ఇద్దరు ఎస్సీ అభ్యర్థులు


ఉత్తర్‌ప్రదేశ్ రాజ్యసభ ఎన్నికల నేపథ్యంలో భారతీయ జనతా పార్టీ (బీజేపీ) అనూహ్య నిర్ణయం తీసుకుంది. ...మిగతా 2 లో...

శంషాబాద్ విమానాశ్రయంలో రూ.1.20 కోట్ల విలువైన

బంగారం సీజ్..!

- శంషాబాద్ విమానాశ్రయంలో 800 గ్రాముల బంగారం పట్టివేత
- తిరుచ్చిరాపల్లి నుంచి వచ్చిన హైదరాబాదీ నగల వ్యాపారి అరెస్ట్
- కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న డీఆర్ఐ అధికారులు

శంషాబాద్‌లోని రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం (ఆర్‌జీఐఏ)లో డైరెక్టరేట్ ఆఫ్ రెవెన్యూ ఇంటెలిజెన్స్ (డీఆర్ఐ) అధికారులు భారీగా బంగారం పట్టుకున్నారు. సోమవారం ఓ ప్రయాణికుడి నుంచి సుమారు 800 గ్రాముల బంగారాన్ని స్వాధీనం చేసుకున్నారు. దీని విలువ రూ. 1.20 కోట్లు ఉంటుందని అంచనా వేశారు.పక్కా సమాచారం మేరకు డీఆర్ఐ అధికారులు ఈ ఆపరేషన్ నిర్వహించారు. తిరుచ్చిరాపల్లి నుంచి ఇండిగో విమానంలో వచ్చిన ఓ ప్రయాణికుడిని అదుపులోకి తీసుకున్నారు. అనంతరం ప్రయాణికుడిని విచారణ కోసం డీఆర్ఐ అధికారులకు అప్పగించారు.ఈ ఘటనపై కేసు నమోదు చేసుకున్న అధికారులు దర్యాప్తు ప్రారంభించారు.



ప్రపంచం పాక్ వైపు ఉన్నప్పుడు..

- రష్యా మాత్రం భారత్‌కు అండగా నిలిచింది: జైశంకర్
- భారత్‌కు రష్యా అండగా నిలిచిందన్న జైశంకర్
- 1950ల నుంచే ఇరు దేశాల మధ్య బంధమని వెల్లడి
- పశ్చిమ దేశాల విమర్శలపై భారత్ వైఖరి స్పష్టీకరణ
- రష్యాతో వాణిజ్యం, ఇంధన సహకారం కొనసాగింపు
- ఉక్రెయిన్ యుద్ధానికి చర్చలే పరిష్కారమన్న భారత్

భారత్-రష్యా సంబంధాలు నేటివి కావని, దాని వెనుక దశాబ్దాల చరిత్ర ఉందని విదేశాంగ మంత్రి ఎస్.జైశంకర్ స్పష్టం చేశారు. భారత్ భద్రత, ప్రాదేశిక సమగ్రతకు ముప్పు వచ్చిన సందర్భాల్లో రష్యా అండగా నిలిచిందని గుర్తుచేశారు. ఒక దేశంతో సంబంధాలను మరో దేశం అనుభవంతో పోల్చి చూడలేమని స్పష్టం చేశారు. ...మిగతా 2 లో...

భారత్-అమెరికా వాణిజ్య చర్చలపై నిర్మలా సీతారామన్

కీలక వ్యాఖ్యలు



- భారత్-అమెరికా వాణిజ్య చర్చల్లో స్తబ్ధత ఏర్పడిందన్న నిర్మలా సీతారామన్
- ప్రస్తుతం వాణిజ్యం భారత్‌కే అనుకూలంగా ఉందని వెల్లడి
- ఈయూ ఒప్పందాన్ని విజయవంతమైన ఉదాహరణగా చూపిన ఆర్థిక మంత్రి
- వాణిజ్య లోటును తగ్గించుకోవాలని అమెరికా భావిస్తోందని వ్యాఖ్య

భారత్, అమెరికాల మధ్య కొంతకాలంగా కొనసాగుతున్న వాణిజ్య ఒప్పంద చర్చలు దాదాపుగా తుది దశకు చేరుకున్నప్పటికీ, ప్రస్తుతం అవి ప్రతిష్టంభనలో ఉన్నట్లు కనిపిస్తున్నాయని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ పేర్కొన్నారు. ఇరు దేశాల మధ్య వాణిజ్యం ప్రస్తుతం భారత్‌కు అనుకూలంగా ఉండటంతో, ఆ లోటును తగ్గించుకోవడానికి అమెరికా తీవ్రంగా ప్రయత్నిస్తోందని ఆమె వెల్లడించారు. ...మిగతా 2 లో...

హైదరాబాదు లబ్ధిదారులకు అల్టిమేటం..

9లోగా రూ.లక్ష కట్టకపోతే ఇందిరమ్మ ఇల్లు

రద్దు..!

- ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు ప్రభుత్వం తుది హెచ్చరిక
- అక్టోబరు 9 లోగా లక్ష రూపాయలు చెల్లించాలని ఆదేశం
- గడువు దాటితే ప్రొవిజినల్ అలాట్‌మెంట్ రద్దు చేస్తామని స్పష్టీకరణ
- ఇప్పటికే 59 శాతం మంది లబ్ధిదారుల చెల్లింపులు పూర్తి
- ఖాళీ అయ్యే ఇళ్లు వెయిటింగ్ లిస్టులో ఉన్నవారికి కేటాయింపు

హైదరాబాద్ నగరంలో క్యూర్ పరిధిలోని ఇందిరమ్మ ఇళ్ల టవర్ల లబ్ధిదారులకు తెలంగాణ హౌసింగ్ బోర్డు కీలక ప్రకటన చేసింది. లబ్ధిదారులు తమ వాటాగా చెల్లించాల్సిన లక్ష రూపాయల మొత్తానికి అక్టోబరు 9వ తేదీని తుది గడువుగా నిర్ణయించింది. ఈ గడువులోగా డబ్బు చెల్లించని వారి ప్రొవిజినల్ అలాట్‌మెంట్ లెటర్లను ఎలాంటి ముందస్తు నోటీసు లేకుండానే రద్దు చేస్తామని స్పష్టం చేసింది.తెలంగాణ హౌసింగ్ బోర్డు వైస్ చైర్మన్, హౌసింగ్ కమిషనర్ వి.పి.గౌతమ్ ఆదివారం ఈ వివరాలు వెల్లడించారు. క్యూర్ పరిధిలోని 16 అసెంబ్లీ నియోజకవర్గాల్లో మొత్తం 5,501 మందికి ప్రొవిజినల్ అలాట్‌మెంట్ లెటర్లు జారీ చేయగా, ఇప్పటివరకు 3,271 మంది (దాదాపు 59.46 శాతం) మాత్రమే తమ చెల్లింపులు పూర్తి చేసినట్లు తెలిపారు. మిగిలిన లబ్ధిదారులు కూడా వెంటనే స్పందించి, గడువులోగా ఆన్‌లైన్‌లో చెల్లింపులు పూర్తి చేయాలని ఆయన కోరారు.

ఓటర్ల జాబితా సవరణపై ప్రతిపక్షాల విమర్శలు... బీజేపీ చీఫ్ రామచందర్ రావు

కౌంటర్...

- ఓటర్ల జాబితా సవరణ ఈసీ ప్రక్రియేనన్న రామచందర్ రావు
- దొంగ ఓటర్లను, చనిపోయిన ఓటర్లను తొలగించడమే లక్ష్యమని వ్యాఖ్య
- ఓవైసీ, కాంగ్రెస్ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నాయన్న రామచందర్ రావు
- ఓడిపోయినప్పుడల్లా ఈసీ, ఈవీఎంలపై నిందలు వేస్తారని విమర్శలు

ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ (సర్) ప్రక్రియపై ప్రతిపక్షాలు ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నాయని తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు రామచందర్ రావు విమర్శించారు. ఇది బీజేపీ చేస్తున్న కార్యక్రమం కాదని, భారత ఎన్నికల సంఘం (ఈసీఐ) చేపట్టిన ప్రక్రియ అని స్పష్టం చేశారు.



...మిగతా 2 లో...



ట్రంప్ దిగిపోయినా ఇరాన్ యుద్ధం ఆగదా? మాజీ అధికారి సంచలన అంచనా

- అమెరికా తర్వాతి అధ్యక్షుడికీ ఇరాన్ సమస్య తప్పకపోవచ్చని అంచనా
- ఆర్థిక ఆంక్షలు, సైనిక దాడులు కొనసాగొచ్చని మెక్‌గర్క్ వ్యాఖ్య
- దౌత్యం, సైనిక ఒత్తిడి రెండూ కొనసాగిస్తున్న అమెరికా

2 లో

TGTEL/26/A5513 వార్త దీపిక

ట్రంప్ దిగిపోయినా ఇరాన్ యుద్ధం ఆగదా? మాజీ అధికారి సంచలన అంచనా

మొదటిపేజీ తరువాయి

అమెరికా–ఇరాన్ మధ్య కొనసాగుతున్న ఘర్షణ ఇప్పట్లో ముగిసేలా కనిపించడం లేదని గతంలో అమెరికా ప్రభుత్వం పనిచేసిన కీలక అధికారి బ్రెట్ మెక్‌గర్క్ అంచనా వేశారు. ఈ పోరు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పదవీకాలం ముగిసే వరకు కొనసాగొచ్చని, ఆ తర్వాత వచ్చే అధ్యక్షుడికి ఇరాన్ సమస్య అలాగే మిగిలే అవకాశం ఉందని ఆయన చెప్పారు. ఇరాన్‌తో పూర్తిస్థాయి ఒప్పందానికి ప్రస్తుతం స్పష్టమైన మార్గం కనిపించడం లేదన్నారు.ఇరాన్‌పై ఆర్థిక ఆంక్షలు, అప్పుడప్పుడు సైనిక దాడులు, మధ్యంతర కాల్పుల విరమణ ఒప్పందాలు కొనసాగే అవకాశముందని మెక్‌గర్క్ తెలిపారు. ఇరాన్ రాజకీయ వ్యవస్థలో పెద్ద మార్పు వస్తే తప్ప ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం కష్టమని అభిప్రాయపడ్డారు. అణు అంశంపై ఒప్పందం కుదరడం కూడా మరింత కష్టమేనన్నారు.ట్రంప్ ప్రభుత్వం మాత్రం దౌత్య చర్చలు, సైనిక ఒత్తిడి రెండింటినీ కొనసాగిస్తోంది. ఇరాన్ అణ్వాయుధాలు పొందకుండా అడ్డుకోవడమే లక్ష్యమని అమెరికా ఇంధన మంత్రి క్రిస్ రైట్ చెప్పారు. అవసరమైతే సైనిక చర్యకు సిద్ధంగా ఉంటూనే చర్చల మార్గాన్ని కూడా తెరిచి ఉంచామని తెలిపారు.గల్ఫ్ ప్రాంతంలో ఇంధన మౌలిక వసతులపై దాడుల ముప్పు ఉండటంతో అమెరికా ఇంధన సరఫరాలపై ఆందోళన కొనసాగుతోంది. ఈ యుద్ధం వల్ల చమురు, గ్యాస్ ధరలు పెరిగే ప్రమాదం ఉందని రైట్ అంగీకరించారు. అయితే హర్మూజ్ జలసంధి నుంచి చమురు సరఫరా పెరగడం, అమెరికాలో పెట్రోల్ ఉత్పత్తి రికార్డు స్థాయిలో ఉండటం వల్ల రానున్న వారాల్లో పెట్రోల్, డీజిల్ ధరలు తగ్గొచ్చని ఆయన అంచనా వేశారు.ఇటీవల గల్ఫ్ ప్రాంతంలో ఉద్రిక్తతలు పెరగడంతో చమురు మార్కెట్‌పై కూడా ప్రభావం పడింది. అక్టోబర్ 1న బ్రెంట్ క్రూడ్ ధర నాలుగు శాతానికి పైగా పెరిగి బ్యారెల్‌కు 102.31 డాలర్లకు చేరింది. ఇరాన్ నుంచి మరిన్ని దాడులు జరిగే అవకాశం ఉందన్న భయాలు మార్కెట్‌పై ఒత్తిడి పెంచుతున్నాయి.అమెరికాలో ఈ యుద్ధం రాజకీయంగానూ చర్చనీయాంశంగా మారింది. ఇంధన ధరల పెరుగుదలపై ప్రజల్లో ఆందోళన పెరుగుతున్న వేళ నవంబర్ మధ్యంతర ఎన్నికలు సమీపిస్తున్నాయి. తాజా సీబీఎస్ పోలింగ్‌లో 10 మందిలో తొమ్మిది మంది ఇరాన్ ఘర్షణ వల్ల అమెరికాలో పెట్రోల్, చమురు ధరలు పెరిగాయని భావిస్తున్నట్లు వెల్లడైంది.

విమర్శలు... బీజేపీ చీఫ్ రామచందర్ రావు కౌంటర్...

మొదటిపేజీ తరువాయి

కాంగ్రెస్ హయాంలో కూడా ఇది జరిగింది. అప్పుడు వ్యతిరేకించని వారు ఇప్పుడు ఎందుకు వ్యతిరేకిస్తున్నారు?" అని ప్రశ్నించారు. కేరళలో ఎస్ఐఆర్ తర్వాత కాంగ్రెస్ గెలిచినా, దానికి వారి వద్ద సమాధానం లేదని ఎద్దేవా చేశారు."కాంగ్రెస్ లేదా ఇండియా కూటమి ఎన్నికల్లో ఓడిపోయినప్పుడల్లా ఈసీపై లేదా ఈవీఎంలపై నిందలు వేయడం అలవాటుగా మారింది. గత 12 ఏళ్లుగా బీజేపీ అధికారంలో ఉండటంతో ఓవైసీ, కాంగ్రెస్ పార్టీలు విరక్తితో ఉన్నాయి. అందుకే ఎస్ఐఆర్ గురించి ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నాయి" అని రావు ఆరోపించారు. చనిపోయినవారు, నకిలీ ఓటర్లు, విదేశీయుల పేర్లను తొలగించడం, వేరే ప్రాంతాలకు వలస వెళ్లిన వారి ఓట్లను అక్కడికి మార్చడమే ఎస్ఐఆర్ ఉద్దేశమని ఆయన వివరించారు.కాగా, ఈ ప్రక్రియ ద్వారా ఓటర్లను ఉద్దేశపూర్వకంగా తొలగిస్తున్నారని, ఇది బీజేపీకి లబ్ధి చేకూర్చేందుకేనని ఆరోపిస్తూ ప్రతిపక్షాలు ఆదివారం ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద, దేశంలోని పలు ప్రాంతాల్లో నిరసనలు చేపట్టాయి. ముసాయిదా జాబితా నుంచి 13 కోట్ల పేర్లను తొలగించారని వారు ఆరోపిస్తున్నారు. అయితే, అధికార బీజేపీ ఈ ఆరోపణలను తోసిపుచ్చింది.

బాల్య వివాహాలకు స్వస్తి పలకాలి







బాలల అక్రమ రవాణా, మహిళలు--చిన్నారులపై హింసకు అడ్డుకట్ట వేయాలి


వార్త దీపిక న్యూస్

బాల్య వివాహాలు, బాలల అక్రమ రవాణా, మహిళలు--చిన్నారులపై జరుగుతున్న హింసను అరికట్టేందుకు ప్రజల్లో చైతన్యం తీసుకురావాల్సిన అవసరం ఉందని మహబూబాబాద్ జిల్లా బాలల సంక్షేమ సమితి చైర్పర్సన్ డాక్టర్ కె. నాగవాణి అన్నారు. ప్రజలు అధికంగా సంచరించే ప్రాంతాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ బాలల హక్కులు, మహిళల భద్రతపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు.కురవిలోని సంత, వీరభద్రస్వామి జాతర ప్రాంగణంలో ఎఫ్ఎంఎం సాంఘిక సేవా సంస్థ--వరంగల్, యాంటీ హ్యూమన్ ట్రాఫిక్ యూనిట్--మహబూబాబాద్, షీ టీం పోలీసుల ఆధ్వర్యంలో బాల్య వివాహాలు, బాలల అక్రమ రవాణా నిర్మూలనపై కళాజాత నిర్వహించారు. కళాజాత బృందం పాటలు, ప్రదర్శనల ద్వారా ప్రజలకు అవగాహన కల్పించింది. ఇదే సంస్థల ఆధ్వర్యంలో మహబూబాబాద్ బస్టాండ్ ప్రాంగణంలోనూ అవగాహన సదస్సులు నిర్వహిస్తూ ప్రజల్లో చైతన్యం తీసుకొస్తున్నారు.ఈ సందర్భంగా డాక్టర్ కె. నాగవాణి మాట్లాడుతూ మహిళలు, పిల్లలపై హింసకు సంబంధించిన ఘటనలు నమోదవుతున్న నేపథ్యంలో తల్లిదండ్రులు, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. సరైన అవగాహన లేకపోవడం వల్ల కొన్ని ప్రాంతాల్లో బాల్య వివాహాలు జరుగుతున్నాయని, బాల్య వివాహం చట్టరీత్యా నేరమని స్పష్టం చేశారు.బాలికకు 18 సంవత్సరాలు, బాలుడికి 21 సంవత్సరాలు నిండిన తర్వాతే వివాహం చేయాలని, అంతకుముందు వివాహం జరిపితే సంబంధిత వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. బాల్య వివాహాలను అరికట్టడంలో తల్లిదండ్రులతో పాటు సమాజంలోని ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకోవాలని కోరారు.మహిళలు, చిన్నారుల సంక్షేమం కోసం పోలీసు శాఖతో పాటు వివిధ ప్రభుత్వ శాఖలు, స్వచ్ఛంద సంస్థలు సమన్వయంతో పనిచేస్తున్నాయని తెలిపారు. ప్రజల్లో అవగాహన పెంచేందుకు స్వచ్ఛంద సంస్థలు చేపడుతున్న కళాజాతలు, సదస్సులు అభినందనీయమన్నారు. పిల్లలపై వేధింపులు, బాల్య వివాహాలు, బాలల అక్రమ రవాణా వంటి ఘటనల సమాచారం తెలిస్తే చైల్డ్ హెల్ప్‌లైన్ 1098కు సమాచారం అందించాలని సూచించారు.ఎఫ్ఎంఎం సాంఘిక సేవా సంస్థ డైరెక్టర్ సిస్టర్ సహాయ మాట్లాడుతూ పిల్లలు, మహిళల సంక్షేమం కోసం తమ సంస్థ నిరంతరం పనిచేస్తోందన్నారు. బాల్య వివాహాలు, బాలల అక్రమ రవాణా, చిన్నారులపై లైంగిక దోపిడీని నిరోధించేందుకు వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రజలకు విషయాలు సులభంగా అర్థమయ్యేలా కళాజాత ప్రదర్శనలు, అవగాహన సదస్సుల ద్వారా సామాజిక చైతన్యం తీసుకురావడమే లక్ష్యమని వివరించారు.కార్యక్రమంలో సంస్థ ప్రాజెక్టు కోఆర్డినేటర్ ఎర్ర శ్రీకాంత్, ఫీల్డ్ కోఆర్డినేటర్లు సిహెచ్. సమర, ఎన్. శిరీష, షీ టీం సిబ్బంది పార్వతి, ప్రియాంక, అరుణ, యాంటీ హ్యూమన్ ట్రాఫిక్ యూనిట్ సిబ్బంది సుప్రజ, రమేష్, భరోసా టీం సభ్యులు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

కొండాపురానికి విద్యుత్ వెలుగులు.. రూ.2.80 కోట్లతో సబ్‌స్టేషన్ ప్రారంభం

నాలుగు గ్రామాల లో-వోల్టేజ్ సమస్యకు చెక్.. 2,257 కనెక్షన్లకు ప్రయోజనం

వార్త దీపిక న్యూస్



కోదాడ చిలుకూరు మండలం కొండాపురం గ్రామంలో రూ.2.80 కోట్ల వ్యయంతో నిర్మించిన 33/11 కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్‌ను కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నూతన సబ్‌స్టేషన్ అందుబాటులోకి రావడంతో కొండాపురం, మాధవగూడెం, రామచంద్రనగర్, ఆర్లగూడెం గ్రామాల్లో నెలకొన్న లో–వోల్టేజ్ సమస్యకు శాశ్వత పరిష్కారం లభించనుందని తెలిపారు. ఆయా గ్రామాలకు నిరంతరాయంగా, నాణ్యమైన విద్యుత్ సరఫరా అందించేందుకు సబ్‌స్టేషన్ ఎంతో దోహదపడుతుందని పేర్కొన్నారు.ఈ సబ్‌స్టేషన్ ద్వారా 1,275 గృహ విద్యుత్ కనెక్షన్లు, 982 వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లు కలిపి మొత్తం 2,257 కనెక్షన్లకు ప్రయోజనం చేకూరనుందని ఎమ్మెల్యే తెలిపారు. ముఖ్యంగా వ్యవసాయ రంగానికి మెరుగైన, స్థిరమైన విద్యుత్ సరఫరా అందుబాటులోకి రావడంతో రైతులకు ఎంతో మేలు జరుగుతుందని అన్నారు.గ్రామీణ ప్రాంతాల్లో విద్యుత్ మౌలిక వసతులను మరింత బలోపేతం చేసి ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. కార్యక్రమంలో విద్యుత్ శాఖ అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, రైతులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

కీలక వ్యాఖ్యలు

మొదటిపేజీ తరువాయి

సోమవారం ఢిల్లీలో నిర్వహించిన 'మ్యూనిచ్ లీడర్స్ మీటింగ్ 2026'లో ఆమె మాట్లాడారు. "వాణిజ్య ఒప్పందం కోసం ఇరు దేశాలు పట్టుదలగా చర్చలు జరిపాయి. ప్రస్తుతం ఇచ్చిపుచ్చుకునే ధోరణికి అతీతంగా చర్చలను ముందుకు తీసుకెళ్లడం కష్టతరంగా మారింది" అని ఆమె అభిప్రాయపడ్డారు. అయినప్పటికీ, ఈ చర్చలను మరింత ముందుకు తీసుకెళ్లే అవకాశాలను ఇరుపక్షాలు అన్వేషించవచ్చని సూచించారు.భారత్‌తో వాణిజ్యం వల్ల తమకు ఏళ్లుగా నష్టం జరుగుతోందన్న అమెరికా ఆందోళన ఈ చర్చల్లో స్పష్టంగా ప్రతిబింబిస్తోందని ఆమె తెలిపారు. ఫిబ్రవరి 2026లో ప్రకటించిన మధ్యంతర వాణిజ్య ఒప్పంద ముసాయిదా ప్రాతిపదికన ఈ చర్చలు కొనసాగుతున్నాయి.ఇదే క్రమంలో భారత్–యూరోపియన్ యూనియన్ (ఈయూ) మధ్య కుదిరిన వాణిజ్య ఒప్పందాన్ని ఆమె ఒక విజయవంతమైన ఉదాహరణగా పేర్కొన్నారు. యూరోపియన్ కమిషన్ ప్రెసిడెంట్ అభివర్ణించినట్లుగా ఇది 'తల్లి లాంటి ఒప్పందం' అని ఆమె కొనియాడారు. ఈ ఒప్పందంలో భాగంగా భారత్ 92.5 శాతం టారిఫ్ లైన్లను, 97 శాతం వాణిజ్య విలువను అందుబాటులోకి తెస్తే, ఈయూ తన వైపు నుంచి 97 శాతం టారిఫ్ లైన్లను, 99 శాతం వాణిజ్య విలువను విముక్తం చేసిందని ఆమె వివరించారు.

ప్రపంచం పాక్ వైపు ఉన్నప్పుడు..

మొదటిపేజీ తరువాయి

ఢిల్లీలో ఆదివారం జరిగిన మ్యూనిక్ భద్రతా సమావేశంలో జైశంకర్ మాట్లాడారు. 1950ల నుంచి భారత్, రష్యా మధ్య మంచి సంబంధాలు కొనసాగుతున్నాయని చెప్పారు. అప్పట్లో ప్రపంచంలోని చాలా దేశాలు పాకిస్థాన్‌లోని సైనిక పాలనకు మద్దతుగా ఉన్నా.. రష్యా మాత్రం భారత్‌కు అండగా నిలిచిందని పేర్కొన్నారు. ఆ చరిత్రను తాము మర్చిపోలేమన్నారు. పశ్చిమ దేశాలు రష్యాతో భారత్ సంబంధాలపై ప్రశ్నలు లేవనెత్తుతున్న నేపథ్యంలో జైశంకర్ ఈ వ్యాఖ్యలు చేశారు. యూరప్‌కు రష్యాతో ఉన్న అనుభవం వేరు, భారత్‌కు ఉన్న అనుభవం వేరని చెప్పారు. భారత్ దృష్టిలో రష్యాతో సంబంధాలు ఇప్పటికీ సానుకూలంగానే ఉన్నాయని తెలిపారు. కాలక్రమంలో ఈ బంధం రక్షణ రంగానికే పరిమితం కాలేదని జైశంకర్ అన్నారు. వాణిజ్యం, పెట్టుబడులు, ఇంధనం, అణు, అంతరిక్ష రంగాల్లోనూ సహకారం విస్తరించిందని చెప్పారు. రష్యాతో ఇంధన సహకారాన్ని కొనసాగించడంపై పశ్చిమ దేశాల నుంచి విమర్శలు వస్తున్న వేళ ఆయన ఈ అంశాన్ని ప్రస్తావించారు. ఉక్రెయిన్ యుద్ధంపైనా భారత్ వైఖరిని జైశంకర్ మరోసారి స్పష్టం చేశారు. యుద్ధానికి ముగింపు పలకడానికి చర్చలు, దౌత్యం, సంప్రదింపులే మార్గమని అన్నారు. ఇటీవలి నెలల్లో భారత్ రష్యా, ఉక్రెయిన్‌తో నేరుగా చర్చలు జరిపిందని తెలిపారు. నల్ల సముద్రంలో నౌకల రాకపోకలు, ధాన్యం, ఇంధన ఎగుమతులు, కీలక మౌలిక సదుపాయాలపై దాడుల వంటి అంశాలపై ఇరు దేశాలతో మాట్లాడినట్లు వెల్లడించారు.

ఫ్లైదుబాయ్ కో-పైలట్ అసలు టార్గెట్ ఏంటో తెలిసిపోయింది!

మొదటిపేజీ తరువాయి

ఈ ఘటనపై సిబ్బంది వాంగ్మూలాలు, విమానయాన అధికారులకు ఇచ్చిన నివేదికలు, ఎయిర్‌పోర్ట్ సిబ్బంది, ఎయిర్ ట్రాఫిక్ కంట్రోలర్ల వివరాల ఆధారంగా ఈ కథనాన్ని రూపొందించినట్లు తెలిపింది.కాక్‌పిట్‌లోకి వెళ్లే ముందు హమ్మామీ ప్రార్థనలు చేస్తున్నట్లు నటించినట్లు సమాచారం. ఆ తర్వాత క్రాష్ యాక్స్ తీసుకుని కెప్టెన్ మచ్చర్‌పై వెనుక నుంచి దాడి చేసినట్లు నివేదిక పేర్కొంది. తీవ్రంగా గాయపడినప్పటికీ కెప్టెన్ కాక్‌పిట్ తలుపు తెరవగలిగారు. దీంతో ప్రయాణికులు, డ్యూటీలో లేని ఇద్దరు పైలట్లు లోపలికి వెళ్లి పరిస్థితిని అదుపులోకి తీసుకునే ప్రయత్నం చేశారు.అంతకుముందు హమ్మామీ ఆటోపైలట్‌ను ఆపి విమానం కంట్రోల్ స్టిక్‌ను కిందకు నెట్టినట్లు సమాచారం. దీంతో విమానం కేవలం 30 సెకన్లలో దాదాపు 16 వేల అడుగులు కిందకు దూసుకెళ్లింది. వేగం గంటకు 970 కిలోమీటర్లకు పైగా పెరిగినట్లు నివేదిక తెలిపింది. ఈ సమయంలో విమానం తోక భాగంలోని రడ్డర్ దెబ్బతిన్నట్లు పేర్కొంది.విమానం ఇంజిన్లకు సంబంధించిన ఫ్యూయల్ స్విచ్‌లను 'రన్' నుంచి 'కటాఫ్'కు మార్చారా? అనే కోణంలోనూ దర్యాప్తు జరుగుతోంది. ఘటన సమయంలో విమానంలోని ఎమర్జెన్సీ లైట్లు వెలిగాయి. రెండు ఇంజిన్లు ఆగిపోయినా, జనరేటర్లు పనిచేయకపోయినా ఇలాంటి పరిస్థితి ఏర్పడే అవకాశం ఉందని నివేదిక వివరించింది.చివరకు ప్రయాణికులు హమ్మామీని అదుపులోకి తీసుకున్నారు. డ్యూటీలో లేని పైలట్లు విమానాన్ని తమ నియంత్రణలోకి తీసుకుని సౌదీ అరేబియాలోని తబుక్‌లో సురక్షితంగా ల్యాండ్ చేశారు. తీవ్రంగా గాయపడిన కెప్టెన్‌ను ఆసుపత్రికి తరలించారు. కో–పైలట్‌ను సౌదీ అధికారులకు అప్పగించారు. ఈ ఘటనను ఇజ్రాయెల్ 'ఉగ్రదాడి'గా పేర్కొంది. టెల్ అవీవ్‌కు వెళ్లే విమానంలో ఒమన్ పైలట్‌కు అనుమతి ఎలా లభించిందన్న అంశంపైనా దర్యాప్తు కొనసాగుతోంది.

రాజ్యసభ ఎన్నికలు

కేంద్ర మంత్రులకు బీజేపీ షాక్.. అందరూ కొత్తవారే!

మొదటిపేజీ తరువాయి

పదవీకాలం ముగియనున్న ఇద్దరు కేంద్ర మంత్రులతో సహా ఏ ఒక్క సిట్టింగ్ ఎంపీకి తిరిగి అవకాశం కల్పించకుండా, ఎనిమిది మంది కొత్త ముఖాలను బరిలోకి దింపింది. ముఖ్యంగా కేంద్ర మంత్రులు హర్దీప్ సింగ్ పురి, బీఎల్ వర్మలను పక్కనపెట్టడం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది.ఉత్తరప్రదేశ్ నుంచి ఖాళీ అవుతున్న 10 రాజ్యసభ స్థానాలకు అక్టోబర్ 16న పోలింగ్ జరగనుంది. అసెంబ్లీలోని బలాబలాల ప్రకారం బీజేపీ ఎనిమిది, సమాజ్‌వాదీ పార్టీ రెండు స్థానాలను గెలుచుకునే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో బీజేపీ తన ఎనిమిది మంది అభ్యర్థుల జాబితాను సోమవారం విడుదల చేసింది. ధర్మపాల్ సింగ్, రాధాకాంత్ ఓఝా, ప్రకాశ్ పాల్, విద్యాసాగర్ సోన్‌కర్, గోపీ కృష్ణ పాండే, ప్రియాంక సింగ్ రావత్, రామ్ ప్రతాప్ సింగ్ చౌహాన్, శ్రుతి గంగ్వార్‌లను అభ్యర్థులుగా అధిష్ఠానం ప్రకటించింది. 2027 ఎన్నికలే లక్ష్యంగా ఎంపిక 2027లో జరగనున్న ఉత్తరప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని బీజేపీ ఈ అభ్యర్థులను ఎంపిక చేసినట్లు స్పష్టమవుతోంది. సామాజిక సమీకరణాలతో పాటు పార్టీ సంస్థాగత అనుభవానికి ఇందులో పెద్దపీట వేశారు. ఈ జాబితాలో ముగ్గురు ఓబీసీ, ఇద్దరు షెడ్యూల్డ్ కులాల (ఎస్సీ), ముగ్గురు అగ్రవర్ణాల అభ్యర్థులు ఉన్నారు. వీరిలో ఇద్దరు మహిళలకు అవకాశం కల్పించడం విశేషం. బారాబంకి మాజీ ఎంపీ ప్రియాంక సింగ్ రావత్, ఝార్ఖండ్ గవర్నర్ సంతోష్ గంగ్వార్ కుమార్తె శ్రుతి గంగ్వార్‌లను మహిళా అభ్యర్థులుగా ఎంపిక చేశారు. ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు ప్రకాశ్ పాల్, ప్రముఖ దళిత నేత, మాజీ ఎంపీ విద్యాసాగర్ సోన్‌కర్, అలహాబాద్ హైకోర్టు బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా రెండుసార్లు పనిచేసిన రాధాకాంత్ ఓఝా వంటి వారికి ఈ జాబితాలో చోటు దక్కింది. ఈ నిర్ణయంతో పార్టీలో కింది స్థాయి నుంచి పనిచేస్తున్న వారికి ప్రాధాన్యం ఇస్తున్నట్లు బీజేపీ సంకేతాలు పంపింది.

TGTEL/26/A5513 వార్త దీపిక

ఆర్టీసీ కాలనీ అధ్యక్షుని ఏకగ్రీవ ఎన్నిక

సంగారెడ్డి, అక్టోబర్ 5, వార్త దీపిక న్యూస్ :

జిల్లా కేంద్రమైన సంగారెడ్డి పట్టణంలోని తోడేలు గూడెం ఆర్టీసీ కాలనీ అధ్యక్ష, కార్యదర్శులకు ఎన్నికలు నిర్వహించారు. అనంతరం ఆర్టీసీ కాలనీ వాసులు నిర్ణయం తీసుకున్నారు. ఆర్టీసీ కాలనీ ప్రజలు అధ్యక, కార్యదర్శులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆర్టీసీ కాలనీ అధ్యక్షులుగా రాజేశ్వర్ గౌడ్, ఉపాధ్యక్షులుగా ఎం.డి. యాదుల్ పాటిల్, జనరల్ సెక్రటరీ లక్ష్మణ్, జాయింట్ సెక్రటరీ రాజయ్యచారి, గౌరవ అధ్యక్షులుగా అన్వర్, పోచయ్య, కోశాధికారిగా క్రిష్ణ, సలహదారులుగా సిహెచ్.రాజన్న, మురళీ దర్ రెడ్డి, ఎం.మోహన్, ఎస్.రమేష్ కుమార్, డి.లక్ష్మణ్, అసిమ్ బాయ్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. తమ ఎన్నికకు



సహకరించిన కాలనీ ప్రజలకు అభినందనలు తెలిపారు. ఆర్టీసీ కాలనీలో ఏమైన సమస్యలుంటే దగ్గరుండి పరిష్కరించేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ కాలనీ వాసులు పాల్గొన్నారు.



సత్యాగ్రహ దీక్షలో సేవదళ్ కాంగ్రెస్ కమిటీ సభ్యులు

సంగారెడ్డి, అక్టోబర్ 5, వార్త దీపిక న్యూస్ :

తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ సేవాదళ్ ఆధ్వర్యంలో చలో గాంధీ భవన్ సత్యాగ్రహ దీక్షలో పాల్గొనేందుకు కాంగ్రెస్ జిల్లా సేవాదళ్ జిల్లా అధ్యక్షుడు కరణం సందీప్ ఆధ్వర్యంలో నాయకులు సత్యాగ్రహ దీక్షలో పాల్గొన్నారు. సోమవారం టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్ ఆదేశాల మేరకు 'చలో గాంధీభవన్' కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా జిల్లా సేవాదళ్ అధ్యక్షుడు సందీప్ మాట్లాడుతూ ఎస్ఐఆర్‌లో అర్హులైన ఓటర్ల పేర్లు తొలగిస్తున్నారని ఆరోపించారు. ఎలక్షన్ కమిషనర్ జ్ఞానేశ్వర్‌కుమార్ రాజీనామా చేయాలని, డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సేవాదళ్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



శ్రీ వారధి బ్యాంక్ ఎట్ ఆల్ ప్రారంభం

ఎంపి. రఘునందన్ రావు

పటాన్ చెరు, అక్టోబర్ 5, వార్త దీపిక న్యూస్ :

నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ వారధి బ్యాంక్ ఎట్ ఆల్ ను మెదక్ ఎంపి. రఘునందన్ రావు ప్రారంభించారు. సోమవారం రఘునందన్ రావు శ్రీ వారధి బ్యాంక్ ఎట్ ఆల్‌ను ప్రారంభించన అనంతరం మాట్లాడుతూ పటాన్‌చెరు ప్రాంతంలో శ్రీ వారధి బ్యాంక్ ఎట్ ఆల్ ప్రారంభం కావడం సంతోషకరమైన విషయమన్నారు. సంస్థ నిర్వాహకులకు శు భాకాంక్షలు తెలియజేస్తూ, ఈ సంస్థ మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షి ంచారు. సంగారెడ్డి మాజీ శాసనసభ్యులు కుర్ర సత్యనారాయణ మాట్లాడుతూ పటాన్‌చెరు ప్రాంతంలో శ్రీ వారధి బ్యాంక్ ఎట్ ఆల్ ప్రారంభించడం అభినందనీ యమన్నారు. సంస్థ నిర్వాహకులకు శు భాకాంక్షలు తెలియజేస్తూ, భవిష్యత్తులో సంస్థ మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. అమిన్ పూర్ అనంతరం బీజేపీ మండల అధ్యక్షులు ఈర్ల రాజు ముదిరాజ్ మాట్లాడుతూ శ్రీ వారధి బ్యాంక్ ఎట్ ఆల్ ప్రారంభం కావడం సంతోషమని పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో శ్రీ వారధి బ్యాంక్ ఎట్ ఆల్ మరింత అభివృద్ధి చెంది మంచి పేరు సంపాదించుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి కొలుకూరి రాజశేఖర్ రెడ్డి, జిల్లా నాయకులు కొండా లక్ష్మణ్, బైండ్ల కుమార్, బీజేపీ జిల్లా కౌన్సిల్ సభ్యులు అంజిరెడ్డి, మండల అధ్యక్షులు జగన్ రెడ్డి, మాజీ మండల అధ్యక్షులు నవీన్ కుమార్ ముదిరాజ్, రాము, సుజాత, శిరీష, భాస్కర్, రమేష్, కృష్ణ తదితర బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





కెనాల్ నీళ్లతో బొమ్మారెడ్డిగూడెం చెరువులు నింపే దిశగా సర్వే

అందోల్/జోగిపేట, అక్టోబర్ 5, వార్త దీపిక న్యూస్ :


చౌటకూర్ మండలంలోని బొమ్మారెడ్డిగూడెం గ్రామ శివారులోని చెరువులకు కెనాల్ ద్వారా నీటిని మళ్లించే దిశగా మంత్రి దామోదర్ రాజనర్సింహ ఆదేశాల మేరకు ఏఈ మధుసూదన్ అధికారులు సోమవారం సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ గ్రామంలోని చెరువులకు కెనాల్ ద్వారా నీటిని మళ్లించేలా చర్యలు తీసుకుంటున్న మంత్రి దామోదర్ రాజనర్సింహకు కృతజ్ఞతలు తెలిపారు. నీరు అందుబాటులోకి వస్తే గ్రామ రైతులకు ఎంతో ప్రయోజనం చేకూరుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ బొమ్మారెడ్డిగూడెం గ్రామ అధ్యక్షుడు, రిటైర్డ్ ఎంపీడీవో హరిసింగ్ నాయక్, సీనియర్ నాయకులు కుమ్మరి సాయిలు, మేఘరాజ్ నాయక్, లక్ష్మణ్, లంబాడా హక్కుల పోరాట సమితి జిల్లా కార్యదర్శి మహేష్ రాథోడ్, గణేష్ జాదవ్, కిషన్ డీలర్, చిరంజీవి, మూడు శ్రీనివాస్, శివరాం, శివ, కుమ్మరి బిచ్చపచ్చి తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల సత్వర పరిష్కారానికి ప్రజావాణి

జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్

సంగారెడ్డి, అక్టోబర్ 5, వార్త దీపిక న్యూస్ :

ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని, వాటికి చట్టపరమైన పరిష్కారం అందించేందుకు జిల్లా పోలీస్ కార్యాలయంలో ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ తెలిపారు. ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదుదారులతో నేరుగా మాట్లాడిన జిల్లా ఎస్పీ, వారి సమస్యలను ఓపికగా విని ఫిర్యాదులను స్వీకరించారు. అనంతరం సంబంధిత ఎస్‌హెచ్‌ఓలతో ఫోన్ ద్వారా మాట్లాడి, ఆయా సమస్యల పరిష్కారంలో జాప్యానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. ప్రతి ఫిర్యాదుపై నిష్పక్షపాతంగా విచారణ జరిపి, బాధితులకు సత్వర న్యాయం అందేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ స్థానిక పోలీస్ స్టేషన్‌లో తమ సమస్యకు పరిష్కారం లభించని పక్షంలో ప్రజలు భయాందోళనలకు గురికావాల్సిన అవసరం లేదని, ఎలాంటి మధ్యవర్తుల ప్రమేయం లేకుండా, నేరుగా జిల్లా పోలీస్ కార్యాలయంలో ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి సూచించారు.



హెచ్ ఎండిఏ..లే అవుట్ల పై రివ్యూ సమావేశం

నవంబర్ చివరికల్లా భూములు

కోల్పోయిన రైతులకు ప్లాట్లు

కేటాయించాలి

టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి,

నిర్మల జగ్గారెడ్డి

సంగారెడ్డి అక్టోబర్ 5, వార్త దీపిక న్యూస్ :

నియోజకవర్గ పరిధిలో గత ప్రభుత్వ హయాంలో చేపట్టిన హెచ్‌ఎండీఏ ల్యాండ్ పూలింగ్ లే అవుట్లపై జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ సమీక్ష సమావేశం నిర్వహించారు. హెచ్‌ఎండీఏ, రెవెన్యూ శాఖల అధికారులతో నిర్వహించిన సమావేశంలో టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి, నిర్మల జగ్గారెడ్డి పాల్గొన్నారు. ఆరుట్ల, ఇంద్రకరణ్, ఫసల్‌వాది, కంది ప్రాంతాల్లో గతంలో ల్యాండ్ పూలింగ్ ద్వారా భూములు తీసుకుని రైతులకు సర్టిఫికెట్లు ఇచ్చినా, ఇప్పటివరకు ప్లాట్ల పొజిషన్ ఇవ్వలేదని పలువురు రైతులు ఎదురుచూస్తున్న విషయాన్ని సమావేశంలో జగ్గారెడ్డి,నిర్మల ప్రస్తావించారు. ఆయా ప్రాంతాల్లో లే అవుట్ల పరిస్థితి ఏమిటి, పనులు ఎందుకు ఆలస్యమయ్యాయని ప్రశ్నించారు..? ప్రస్తుతం ఎంత మేరకు పూర్తయ్యాయనే అంశాలపై జగ్గారెడ్డి హెచ్‌ఎండీఏ అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆరుట్ల లే అవుట్ పరిధిలో 106 ఎకరాల 14 గుంటల్లో లే అవుట్ ప్రక్రియ పూర్తయినప్పటికీ, ఇంకా లబ్ధిదారుల జాబితా అందలేదని అధికారులు తెలిపారు. ఫసల్‌వాది ప్రాంతంలో భూసేకరణ ప్రక్రియ సుమారు 60 శాతం పూర్తయిందని, కొంత ప్రాంతంలో రైతుల నుంచి అభ్యంతరాలు ఉన్నాయని హెచ్‌ఎండీఏ అధికారులు కలెక్టర్‌కు వివరించారు. 50 ఎకరాలకు హెచ్‌ఎండీఏ లే అవుట్ ప్రతిపాదించగా, ప్రస్తుతం 46 ఎకరాలు మాత్రమే అందుబాటులో ఉన్నాయని, లబ్ధిదారుల జాబితా ఇంకా పంపలేదని అధికారులు తెలిపారు. కంది గ్రామ లే అవుట్ పనులను ఈ నెల 10లోగా పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. కంది, ఫసల్‌వాది లే అవుట్లను కూడా త్వరితగతిన సిద్ధం చేస్తామని అధికారులు వెల్లడించారు. కంది, ఫసల్ వాది, ఆరుట్ల లే అవుట్‌లో నవంబర్ చివరికల్లా ప్లాట్లను కేటాయిస్తామని హెచ్‌ఎండీఏ అధికారులు సమావేశంలో తెలిపారు. లే అవుట్లకు సంబంధించిన మిగిలిన పనులను పూర్తి చేసి, భూములు కోల్పోయిన లబ్ధిదారులకు సాధ్యమైనంత త్వరగా ప్లాట్లు కేటాయించాలని జగ్గారెడ్డి అధికారులను కోరారు. రైతులు సంవత్సరాలుగా ఎదురుచూస్తున్నందున ప్రక్రియలో మరింత జాప్యం లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. నవంబర్ చివరికల్లా హెచ్‌ఎండీఏ లే అవుట్లలో భూములు కోల్పోయిన రైతులందరికీ ప్లాట్లు కేటాయించేలా పనులను వేగవంతం చేయాలని కలెక్టర్ ప్రతీక్ జైన్ అధికారులను ఆదేశించారు. హెచ్‌ఎండీఏ, రెవెన్యూ అధికారులు సమన్వయంతో పనిచేసి పెండింగ్ సమస్యలను పరిష్కరించాలని సూచించారు.





హైదరాబాదులో నెహ్రూ జంతుప్రదర్శనశాల ప్రారంభించి నేటికి 63 సంవత్సరాలు

వార్త దీపిక న్యూస్

నెహ్రూ జంతుప్రదర్శనశాలను హైదరాబాదులో ప్రారంభించి నేటికి 63 సంవత్సరాలు నిండాయి. నెహ్రూ జంతుప్రదర్శనశాల భారత దేశంలోని అతిపెద్ద జంతు ప్రదర్శనశాల ఇది హైదరాబాదులోని మీర్ ఆలమ్ చెరువు సమీపంలో ఉన్నది. దీనిని అక్టోబరు 6, 1963లో ప్రధానమంత్రి నెహ్రూ పేరుమీద స్థాపించారు. ఇది తెలంగాణ అటవీశాఖ ఆధ్వర్యంలో ఉన్నది.ఇది 380 ఎకరాల విస్తీర్ణంలో విస్తరించి ఉండి, ఇంచుమించు 1,500 జాతుల జంతువులు, పక్షులు మొదలైన వాటిని రక్షిస్తున్నది. నెహ్రూ జంతుప్రదర్శనశాల 26 అక్టోబర్ 1959న శంకుస్థాపన చేయబడినది, 6 అక్టోబర్ 1963 నుంచి ప్రజల సందర్శనకు తెరవబడింది. ఈ ఉద్యానవనాన్ని తెలంగాణ ప్రభుత్వ అటవీ శాఖ నడుపుతోంది. దీనికి భారత మొదటి ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ పేరు పెట్టారు.



TGTEL/26/A5513
వార్త దీపిక

ప్రభుత్వ భూమిని కాపాడండి సారు..!

అక్రమాల కట్టడిని అపేయండి

సంగారెడ్డి అక్టోబర్ 5, వార్త దిపిక న్యూస్ :

రోజు రోజుకు ప్రభుత్వ భూమిని అక్రమార్కులు రేచ్చి పోతూ ఖాళీ స్థలం కనిపిస్తే చాలు కబ్జా చేస్తున్నారు. ఏకంగా ప్రభుత్వ భూమిలో అక్రమ కట్టడాలు చేస్తున్నారు. జిల్లా కేంద్రంలోని సంగారెడ్డి పట్టణంలో సర్వే నెంబర్ 374 లో గల ప్రభుత్వ భూమిని -బై -నంబర్ లు చేసి, నకిలీ పత్రాలు సృష్టించి ఎలాంటి పరిమిషన్ లు లేకుండా అక్రమ కట్టడం నిర్మిస్తున్నారు. ఇదిలా ఉంటే అక్రమంగా భూమి కబ్జా చేసిన వెంటనే ఆ అక్రమార్కులపైన చర్యలు తీసుకోవాలని అధికారులు వినతిపత్రం పత్రంలో అందజేశారు. భూమిపైన చర్యలు తీసుకొవాలని మున్సిపల్ కమిషనర్ కు రాజంపేట నుండి మల్కాపూర్ వెళ్లేదారిలో అక్రమ కబ్జా-అక్రమ కట్టడం అపేయాలని కోరారు.





అర్ధరాత్రి ఆసుపత్రిలో తనిఖీలు

తాండూర్ అక్టోబర్ 5, వార్త దిపిక న్యూస్ :

పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య సేవలు పారిశుద్ధ్య నివారణను తాండూర్ మున్సిపల్ చైర్మన్ పట్లోళ్ల నీరజబాల్ రెడ్డి తనిఖీ చేశారు.
ఆదివారం రాత్రివేళ అకస్మికంగా పర్యటించారు. జిల్లా ఆసుపత్రులతో పాటు మాతా శిశు ఆసుపత్రి ని సందర్శించి అక్కడ పరిస్థితులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఆసుపత్రిలోని వివిధ విభాగాలను పరిశీలించి వైద్యులు సిబ్బందితో మాట్లాడి రోగులకు అందుతున్న సేవలపై వివరణ అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రికి వచ్చే రోగులకు ఎలాంటి ఇబ్బందులు ఎదురవుతున్నాయో అనే విషయాన్ని కూడా ఆరా తీశారు, వైద్యం కోసం వచ్చే ప్రజలకు సకాలంలో సేవలు అందించేలా సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఆసుపత్రి పరిసరాల్లో పరిశుద్ధాన్ని నిరంతరం పర్యవేక్షించాలని పరిశుభ్రమైన వాతావరణం ఉండేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. మాతా శిశు వాసపత్రిలో గర్భిణీలో బాలంతలు చిన్నారులకు అవసరమైన వైద్య సేవలు అందుబాటులో ఉండేలా చూడాలని సూచించారు. విధుల్లో నిర్లక్ష్యాన్ని తావివ్వకుండా బాధ్యతగా పనిచేయాలని వైద్యులకు సిబ్బందికి తెలిపారు. ప్రభుత్వాసుపత్రులకు వచ్చే ప్రతి రోగికి మెరుగైన వైద్యం, అవసరమైన సౌకర్యాలు అందేలా అధికారులు సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని పేర్కొన్నారు.



నూతన ఎడిఏ వైద్యనాథ్ ను కలిసిన డిసిఎంఎస్ సిబ్బంది

జహీరాబాద్, అక్టోబర్ 5, వార్త దిపిక న్యూస్ :

నూతన వ్యవసాయ సహాయ సంచాలకులు ఎడిఏ వైద్యనాథ్, డీసీఏంఎస్ బ్రాంచ్ ఇంచార్జి దత్తాత్రి వారి యొక్క సిబ్బంది మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ భేటీలో భాగంగా స్థానిక రైతులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను అధికారి దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. ముఖ్యంగా (విత్తనాలు/ఎరువుల లభ్యత సమస్యలను అంశాలపై చర్చించారు. రైతుల సమస్యల పట్ల వ్యవసాయ అధికారి సానుకూలంగా స్పందించారు. సాగు విషయంలో రైతులకు పూర్తి స్థాయిలో సహాయ సహకారాలు అందిస్తామని, ప్రభుత్వ పథకాలను అర్హులైన ప్రతి రైతుకూ చేరేలా చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా అధికారి హామీ ఇచ్చారు.




ఎస్ఐఆర్‌లో ఓట్ల తొలగింపుపై ఇండియా కూటమి సమావేశం

సీ ఈ సి జ్ఞానేష్ కుమార్ రాజీనామా చేయాలి

డిసిసి అధ్యక్షులు చంద్రశేఖర్ రెడ్డి

సంగారెడ్డి, అక్టోబర్ 5, వార్త దిపిక న్యూస్ :

ఎస్ఐఆర్‌లో భాగంగా ఓట్ల తొలగింపుపై సోమవారం ఇండియా కూటమి నేతలు సమావేశం నిర్వహించారు. అనంతరం వివిధ రాజకీయ పార్టీల నాయకులు పాల్గొని ఓటర్ల జాబితాలో జరుగుతున్న మార్పులు, ఓట్ల తొలగింపుపై చర్చించారు. అర్హులైన ఓటర్ల పేర్లు తొలగించకుండా చర్యలు తీసుకోవాలని నాయకులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా డీసీసీ అధ్యక్షులు చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ ఎస్ఐఆర్ ప్రక్రియలో ఓట్ల తొలగింపుపై సమగ్ర విచారణ జరపాలని డిమాండ్ చేశారు. ఎన్నికల ప్రక్రియపై ప్రజల్లో నమ్మకం నిలబెట్టేందుకు జ్ఞానేష్ కుమార్ రాజీనామా చేయాలని కోరారు. ఓటు హక్కును కాపాడేందుకు అన్ని రాజకీయ పార్టీలు కలిసి పోరాడాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పిసిసి ప్రధాన కార్యదర్శి తోపాజీ అనంత కిషన్ సంగారెడ్డి మున్సిపల్ చైర్ పర్సన్ కూన వనిత సంతోష్ సంగారెడ్డి పట్టణ అధ్యక్షుడు కిరణ్ గౌడ్, టీజేఎస్ నాయకులు తులసి రెడ్డి ఇతర పార్టీల నాయకులు పాల్గొన్నారు.





సమస్యల పరిష్కారానికే ప్రజావాణి

జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్

సంగారెడ్డి, అక్టోబర్ 5, వార్త దిపిక న్యూస్ :

ప్రజల సమస్యల పరిష్కారానికే ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని, ప్రజల నుంచి అందిన ప్రతి అర్జీని క్షుణ్ణంగా పరిశీలించి అర్హత మేరకు సత్వర పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, అదనపు కలెక్టర్లు సంగీత, పాండు ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన అర్జీదారుల సమస్యలను స్వయంగా ఆలకించిన కలెక్టర్, సంబంధిత శాఖల అధికారులకు అర్జీలను పంపించి వెంటనే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల సమస్యల పరిష్కారంలో అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. ప్రతి అర్జీని క్షేత్రస్థాయిలో సమగ్రంగా పరిశీలించి నిర్ణీత సమయంలో సత్వర పరిష్కారం చూపాలన్నారు. జిల్లా ప్రజావాణి దరఖాస్తులతో పాటు పెండింగ్‌లో ఉన్న సీఎం ప్రజావాణి దరఖాస్తులను కూడా త్వరితగతిన పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ప్రజావాణిలో మొత్తం 81 వినతులు అందినట్లు అధికారులు తెలిపారు. వీటిలో కలెక్టరేట్‌కు 53, సంగారెడ్డి డివిజన్‌కు 22 , నారాయణఖేడ్ డివిజన్‌కు 5 , జహీరాబాద్ డివిజన్‌కు 1 వినతి అందగా, అందోల్ డివిజన్‌కు ఎలాంటి వినతులు అందలేదని అధికారులు వెల్లడించారు. ప్రజావాణిలో వచ్చిన ప్రతి దరఖాస్తును సంబంధిత శాఖల అధికారులు పరిశీలించి, సమస్యకు పరిష్కారం చూపేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈఓ జానకిరెడ్డి, బీసీ సంక్షేమాధికారి జగదీష్, సంగారెడ్డి ఆర్డీఓ రాజేందర్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శివప్రసాద్, పీడీ గృహనిర్మాణ శాఖ చలపతిరావు, ఈడీ ఎస్సీ కార్పొరేషన్ ఎస్.బి. రామాచారి, జిల్లా సంక్షేమాధికారిణి లలిత కుమారి, అదనపు డీఆర్డీఓ బాలరాజ్‌తో పాటు వివిధ శాఖల అధికారులు, మున్సిపల్ కమిషనర్లు పాల్గొన్నారు.



రెచ్చిపోతున్న ఇసుకాసురులు

తవ్వుకుంటాం.. అమ్ముకుంటాం..!

ఇసుక రవాణాపై పోలీసుల పంజా

తాండూర్ అక్టోబర్ 5, వార్త దిపిక న్యూస్ :

కాగ్న నది నుంచి అనుమతులు లేకుండా ఇసుకను తరలిస్తున్న నాలుగు ట్రాక్టర్లను బషీరాబాద్ పోలీసులు పట్టుకున్నారు. వీరిశెట్టిపల్లి కాగ్నానది నుంచి ఇసుకను తరలిస్తూ కాశీపూర్ వద్ద వెళుతున్న ట్రాక్టర్లను కోర్ట్ పోలీసులు గుర్తించి అదుపులోనికి తీసుకున్నారు. అనంతరం వాటిని బషీరాబాద్ పోలీస్ స్టేషన్కు తరలించారు. నాలుగు ట్రాక్టర్ల పై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ. విఠల్ తెలిపారు. కాగ్నానది నుంచి అక్రమంగా ఇసుక తరలింపు పై నిగా కొనసాగిస్తామని పోలీసులు తెలిపారు నిబంధనలకు విరుద్ధంగా ఇసుక రవాణాకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అయితే అక్రమ ఇసుక రవాణాలపై పోలీసుల చర్యలు నవమాత్రం గానే ఉంటున్నాయన్న ఆరోపణలు స్థానికంగా వినిపిస్తున్నాయి. ట్రాక్టర్లను పట్టుకోవడం కేసులు నమోదు చేయడం ఆ తర్వాత తూతూ మంత్రంగా వివరించి వదిలేస్తు న్నారని విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. పట్టుబడ్డ ట్రాక్టర్ల పై కేసులతొ సరిపెట్ట కుండా అక్రమ రవాణా వెనుక ఉన్న వ్యక్తులను గుర్తించి చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. ఇసుక దందాకు అడ్డుకట్ట వేసేందుకు ఉన్నతాధికారులు ప్రత్యేకంగా ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తున్నారు.



గో సేవకు ప్రతి ఒక్కరు సహకరించాలి

తాండూర్, అక్టోబర్ 5, వార్త దిపిక న్యూస్ :

పట్టణ గోశాల సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన గో బంధువు ఆత్మీయ సమ్మేళనం ఆత్మీయ వాతావరణం లో జరిగింది. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు శ్రీనివాస్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై గో బంధువులు గోశాల సేవకులతో ఆత్మీయంగా మమేకమయ్యారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి గారు మాట్లాడుతూ గో రక్షణ గోషాల నివారణ వంటి కార్యక్రమాలు సమాజంలో సేవా బావాని పెంపొందించడంలో కీలకపాత్ర పోషిస్తున్నాయని పేర్కొన్నారు. గోశాలలోని మూగజీవుల సంరక్షణ కోసం నిర్వాహకులు సేవకులు చేస్తున్న కృషిని ఆయన అభినందించారు గో సేవ కేవలం ఒక కార్యక్రమంగా కాకుండా నిరంతరం సేవా కార్యక్రమం కొనసాగాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. గో సంరక్షణకు సమాజంలో ప్రతి ఒక్కరు తమవంతు బాధ్యతగా భావించి సహకరిస్తే గోశాల నిర్వహణ మరింత సమర్థవంతంగా కొనసాగుతుందని తెలిపారు అనంతరం గో సేవా సమితి సభ్యులు నిర్వాహకులు సేవకులతో బిఎస్ఆర్ ఆప్యాయంగా మాట్లాడి గోశాల నిర్వహణ గోవుల సంరక్షణ సంబంధిత అంశాలను అడిగి తెలుసుకున్నారు కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన గోశాల సేవా సమితి సభ్యులు అభినందించారు.





Printed, published & Owned by erlla pavan kumar, printed at Saketh Publications, #sy. No-312, Trinetra comples Sangareddy, Telangana -502001.Editor erlla pavan kumar, Rni Regn. No.TG TEL/26/A5513.Email:pavanerla@gmail.como.offic:4-7-25b/h.balajinagar sangareddy :cell:9666466984